సీఎం, డిప్యూటీ సీఎంను కలిసిన డీసీసీబీ చైర్మన్, డైరెక్టర్లు

సీఎం, డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్, డైరెక్టర్లు

మధిర, ఫిబ్రవరి 18: మండలంలోని ఖమ్మంపాడు సహకార సంఘం అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీసీఎం మల్లు భట్టివిక్రమార్కను హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. డీసీసీబీలు, సహకార సంఘాల పదవీకాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించడం పట్ల సీఎం, డిప్యూటీ సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

ముస్లింలను ఉగ్రవాదుల్లా చూడొద్దు

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ముస్లిం మహిళలు

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 18: ముస్లింలను కొంతమంది ఉగ్రవాదుల్లాగా చిత్రీకరిస్తున్నారని, అది వారికి సబబు కాదని, ముస్లిం అంటేనే శాంతిని నెలకొల్పేవారని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మంగళవారం జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సత్తుపల్లి ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో 'ఇస్తేఖ్‌బాల్-ఎ రంజాన్', రంజాన్ మాసానికి స్వాగతం అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. షేక్ అబ్దుల్‌బాసిత్ మాట్లాడుతూ సకల చెడులకు దూరంగా ఉంటూ ఖుర్‌ఆన్ చూపిన మార్గంలో నడిచి మరణానంతరం శాశ్వత స్వర్గం పొందేందుకు ఉపవాసాలు తప్పనిసరిగా చేయబడ్డాయన్నారు. ఉపవాసాలు ఆకలి అంటే ఏమిటో ఆచరణలో తెలుసుకొని పేదవారిని ఆదుకునే గుణం అలవడుతుందన్నారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సత్తుపల్లి అధ్యక్షురాలు దౌలతున్నిసాబేగం, ఇస్రత్‌భానుసాహెబా, అస్మా అంజుమ్‌సాహెబ్, ఫాజియాబేగం తదితరులు పాల్గొన్నారు.

వేమన శతక పద్య గళార్చనలో టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 18: అంతార్జతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లిలో స్వర్గీయ గార్లపాటి పాపాచలం, స్వర్గీయ బొల్లెపల్లి సత్యనారాయణరాజు, ఆశా స్వచ్ఛంద సంస్థ, గండ్ర రామిరెడ్డి లక్ష్మీకాంతమ్మ స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన వేమన శకత పద్య గళార్చనలో సత్తుపల్లి టాలెంట్ స్కూల్ 140 మంది విద్యార్థులు 100 పద్యాలు గళార్చన చేసి తెలుగు రాష్ట్రాల స్థాయిలో రికార్డు నెలకొల్పారని పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేమన పద్య గళార్చన ద్వారా విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల అభివృద్ధి కనబడిందని తల్లిదండ్రులు కూడా సంతృప్తి వ్యక్తపరిచారని పేర్కొన్నారు. ఎంఈవో ఎన్.రాజేశ్వరరావు, జేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.గోపి, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్‌రాజు, లైబ్రేరియన్ రామకృష్ణ, నిర్వాహకులు విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఫేర్‌వెల్ డే వేడుకలు

ఫేర్‌వెల్‌డేలో పాల్గొన్న అధ్యాపకులు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 18: స్థానిక కేజీబీవీ కళాశాలలో మంగళవారం ఫేర్‌వెల్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో బీ.మురళీమోహన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకటనర్సయ్య, దెందుకూరి బుచ్చిబాబు, కడియం శ్రీను, దేవరకొండ శ్రీను, గూడేటి బాబురావు, సీపీఎం మండల కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొప్పు పరమేశ్వరావు, జానకీ వెంకటశివరాం, షేక్ బాజీ, కొండ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, SHAIK YAKOOB PASHA (OLD NAME) CHANGED MY NAME AS SHAIK YAKUB PASHA (NEW NAME) S/O. SHAIK KHAJA, R/O. H.NO. 1-37/3, MAIN ROAD, TEKULAPALLI - 507123, BHADRADRI KOTHAGUDEM DIST,TG.

KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

మధిర, ఫిబ్రవరి 18: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ కాలు తెగిపోయిన ఘటన సోమవారం రాత్రి మధిర పట్టణంలో చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధి11వ వార్డుకు చెందిన గడ్డం నాగమణి ఆసుపత్రికెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రైల్వే ఓవర్‌బ్రిడ్జిపై అంబేద్కర్‌సెంటర్ వైపు నుంచి గుర్తుతెలియని వాహనం వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగమణి కాలు ఒకటి పూర్తిగా తగిపోగా మరోకాలు విరిగింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

'భక్తరామదాసు', పాలేరు చానల్‌కు నీటి విడుదల

పాలేరు పాత కాలువకు విడుదలవుతున్న నీరు

కూసుమంచి, ఫిబ్రవరి 18: భక్తరామదాసు ఎత్తిపోతల పథకానికి, పాలేరు చానల్‌కు ఇరిగేషన్ అధికారులు మంగళవారం నీటిని విడుదల చేశారు. పాత కాలువ కింద పంటలకు, భక్తరామదాసు ఎత్తిపోతల పథకం కింద చెరువులకు నీటిని అందించాలని కోరుతూ ఆయకట్టు రైతులు.. మంత్రి పొంగులేటికి చేసిన విజ్ఞప్తి మేరకు అధికారులు ఈ నీటిని విడుదల చేశారు. పాత కాలువ కింద పంటల కోసం 200 క్యూసెక్కుల నీటిని వదిలారు. నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో సాగవుతున్న సుమారు సుమారు 20వేల ఎకరాల వరి, చెరుకు పంటల కోసం ఈ నీటిని విడుదల చేశారు. పాలేరు రిజర్వాయర్‌లోని నీటి లభ్యతను, వేసవి అవసరాలను పరిగణనలోకి తీసుకొని తాజాగా ఈ నీటిని వదిలారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి పాలేరు రిజర్వాయర్‌కు 5,247 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. అలాగే, పాలేరు ప్రధాన కాలువ ద్వారా 3,812 క్యూసెక్కుల నీటిని, మిషన్ భగీరథ ద్వారా 135 క్యూసెక్కుల నీటిని, పాలేరు చానల్‌కు 200 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

భక్తరామదాసు ఎత్తిపోతల పథకానికి..

పాలేరు నియోజకవర్గంతోపాటు డోర్నకల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించే కూసుమంచి మండలం ఎర్రగడ్డతండాకు వద్ద నిర్మించిన భక్తరామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా మంగళవారం 275 క్యూసెక్కుల నీటిని వదిలారు. కూసుమంచి, తిరుమలాయపాలెం, మరిపెడ బంగ్లాతోపాటు నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లోని కొంత భాగంలో ఉన్న సుమారు 60 వరకు చెరువులకు ఈ నీటిని అందిస్తున్నారు. ఈ చెరువుల కింద ఇతర పంటల సాగుకు ఈ నీటిని వినియోగించుకొంటున్నారు.

నీటిని పొదుపుగా వినియోగించాలి: ఎస్ఈ

పాలేరు నుంచి విడుదలవుతున్న నీటిని వృథాగా పోనీయవద్దని, పొదుపుగా వినియోగించాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మంగలపుడి వెంకటేశ్వరరావు రైతులకు సూచించారు. వేసవి సమీపిస్తోందని, జలాశయాల్లో నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. అందుకని నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని రైతులను, మిషన్ భగీరథ అధికారులను కోరారు. వారబంధీ పద్ధతిలో నీటి విడుదల చేస్తామన్నారు.

సాయిస్ఫూర్తి, శ్రీచైతన్య కళాశాలలకు అటానమస్ గుర్తింపు

సత్తుపల్లి: మాట్లాడుతున్న కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ఖమ్మం రూరల్: స్వీట్లు పంచుకుంటున్న కళాశాల డైరెక్టర్లు, వివిధ విభాగాల అధిపతులు

సత్తుపల్లి, ఫిబ్రవరి 18: స్థానిక సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషనర్ అండ్ జవహర్‌లాల్‌నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ద్వారా ప్రతిష్టాత్మకమైన అటానమస్(స్వయం ప్రతిపత్తి) గుర్తింపు ఏవై-2025-26 సంవత్సరం నుంచి లభించిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ కళాశాల ఈ ఘనత సాధించిన సందర్భంగా అధ్యాపక బృందానికి, సిబ్బందికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపుతో తమకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో ఫార్మాన్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత అధ్యాపకులను, విద్యార్థులను, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ డీఎన్‌వీ.కృష్ణారెడ్డి, అన్ని బ్రాంచ్‌ల విభాగాధిపతులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు..

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 18: మండలంలోని పొన్నెకల్ గ్రామ పరిధిలోగల శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు జేఎన్‌టీయూ నుంచి అటానమస్ హోద లభించిందని కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య అన్నారు. కళాశాలకు అటానమస్ హోదా లభించిన సందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వాహకులు, విద్యార్థులతో కలిసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు శ్రీచైతన్యకు దక్కిన గొప్ప విజయమన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిగీతిక మాట్లాడుతూ నేటి పోటీ మార్కెట్‌లో సాంకేతిక నైపుణ్యం కలిగిన నిర్వాహకులకు మంచి డిమాండ్ ఉందన్నారు. జాబ్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడానికి అటానమస్ హోద ఎంతో ప్రయోజనం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళీకృష్ణ, డీన్ సుదర్శన్, డాక్టర్ రాజేశ్, వైశాలి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడు మృతి

రఘునాథపాలెం, ఫిబ్రవరి 18: ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఖానాపురం హవేలీ సీఐ భానుప్రకాశ్ కథనం ప్రకారం.. ఖమ్మం వైఎస్ఆర్‌నగర్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగి మహమ్మద్ (29) ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. ఏడాది క్రితం రూ.5 లక్షలు నష్టపోయాడు. నాడు తండ్రి మందలించి అప్పులను తీర్చాడు. మహమ్మద్ తన ప్రవర్తన మార్చుకోకుండా అదే రీతిలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడి ఇటీవల మరో రూ.20 లక్షలు పోగొట్టుకున్నాడు. చేసిన అప్పులు తీర్చే స్థోమత లేకపోవడంతో మనస్తాపంతో మంగళవారం వైఎస్ఆర్‌నగర్‌లోని తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి మొహినుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వరి గడ్డి దగ్ధం

కూసుమంచి, ఫిబ్రవరి 18: వరి గడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దగ్ధమైన ఘటన మండలంలోని గైగోళ్లపల్లిలో చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన బొడ్డు మల్సూర్ తన పశువుల కోసం వరి గడ్డి వారిమి వేసుకోగా మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కాలిపోయింది. కూసుమంచి, ఫైర్ సిబ్బంది ఎస్సై మోహన్‌రావు ఆధ్వర్యంలో గైగోళ్లపల్లి చేరుకొని మంటలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.అప్పటికే వరి గడ్డి కాలిపోయింది. సుమారు రూ.50 వేలు నష్టం వాటిల్లిందని మల్సూరు పేర్కొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

నగదు అందజేస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

సత్తుపల్లి, ఫిబ్రవరి 18: మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పరిటాల వరలక్ష్మి మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వాసవిక్లబ్ కపుల్స్ బుగ్గపాడు అధ్యక్షుడు కొనగల సతీశ్ ఆధ్వర్యంలో దహన ఖర్చుల నిమిత్తం మృతురాలి కుటుంబసభ్యులకు రూ.20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ జిల్లా 106 గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రీజియన్ సెక్రటరీ దూపకుంట్ల వీరరాఘవులు ఇచ్చి సమాచారంతో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుళ్ల రామకృష్ణ సహకారంతో ఆర్థికసాయం చేశామన్నారు. కార్యక్రమంలో ఈసీ ఆఫీసర్ గంగిశెట్టి గంగాధర జగదీష్, వైస్‌గవర్నర్ మాశెట్టి వరప్రసాద్, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్‌గుప్త, వాసవిక్లబ్ అధ్యక్షుడు పసుమర్తి రామ్మోహన్‌రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, మురళీ, సాయిరాం పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 18: మండలంలోని మహ్మదాపురం గ్రామంలో నిరుపేదలకు చేగువీర భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చంద్రశేఖర్, సభ్యులు భీమయ్య, సుబ్బారావు, సందీప్, రాధిక, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర

వేంసూరు: శ్రీనివాసరావును పరామర్శిస్తున్న సండ్ర

సత్తుపల్లి, ఫిబ్రవరి 18: మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాచమళ్ల కృష్ణమూర్తి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సండ్ర వెంట బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, మాదిరాజు వాసుదేవరావు, వల్లభనేని పవన్, రావులపల్లి రాంబాబు, కోటమర్తి సుజాతరావు, తుమ్మలపల్లి రమేశ్, కోటమర్తి పార్థసారథిరెడ్డి ఉన్నారు.

శ్రీనివాసరావుకు పరామర్శ

వేంసూరు, ఫిబ్రవరి 18: మండలంలోని కుంచపర్తి గ్రామానికి చెందిన రావి శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యానికి గురయాయరు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పొగుట్ల వెంకటేశ్వరరావు, గండ్ర సోమిరెడ్డి, మద్దిరెడ్డి పుల్లారెడ్డి, రావి వెంకటేశ్వరరావు, శివ, వల్లభనేని సత్యనారాయణ, వల్లభనేని వెంకటేశ్వరరావు, సూరిబాబు, కొరకొప్పు వెంకటేశ్వరరావు, వల్లభనేని చిట్టిబాబు, గుత్తా శ్రీనివాసరావు, కరుణప్రసాద్, రాజు, భిక్షాలు, సుబ్బారావు, రాయల వెంకటేశ్వరరావు, సోమిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణ, యర్రా రమేశ్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో మెరుగైన వైద్యం అందించాలి

రికార్డులు పరిశీలిస్తున్న అదనపు డైరెక్టర్ శశిశ్రీ

ముదిగొండ, ఫిబ్రవరి 18: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆరోగ్య శాఖ అదనపు డైరెక్టర్ శశిశ్రీ అన్నారు. మంగళవారం ముదిగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆస్పత్రిలో జరుగుతున్న కాన్పులు, ఇతర వైద్య సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పత్రిలో సమయ పాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ల్యాబ్‌లో అన్ని పరికరాలు సరిగా పనిచేసేలా చూసుకోవాలని అన్నారు. ఫార్మసీలో అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మందులు అయిపోకముందే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ టాస్క్‌ఫోర్స్ టీం లీడర్ విజయ్ కుమార్, టీం మెంబర్ తిరుపతి, దుర్గ, వైద్యాధికారి అరుణాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

'మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి'

రఘునాథపాలెం, ఫిబ్రవరి 18: ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌పీ ఎంయూ అభ్యర్థిగా బరిలో ఉన్న డాక్టర్ కొలిపాక వెంకటస్వామిని మొదటి ప్రాధాన్య ఓటుతో గెలిపించాలని బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్ కోరారు. ఖమ్మం నగరంలో సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చాపర్తి కుమార్, బర్కం రామ్మోహన్, దొడ్డిపాటి శేఖర్, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి

వేంసూరు, ఫిబ్రవరి 18: ఉపాధ్యాయుల సమస్యలు సేవల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘాన్ని బలపరుస్తూ పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు కోరారు. మంగళవారం వేంసూరులో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి, వేంసూరు పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు చింతా కృష్ణయ్య, గడ్డం రాజశేఖర్‌రెడ్డి, నాయకులు నాగ ఆంజనేయులు, చిన్నవెంకటేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, రమేశ్‌బాబు, రాములు, రామారావు, సురేశ్ పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు అల్పాహారం

వైరాటౌన్, ఫిబ్రవరి 18: మండలంలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం పాఠశాల పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్‌కుమార్, కాకాని శ్రీవాణి అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి రాష్ట్ర ప్రభుత్వం అల్పాహారం అందించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించిన స్పెషలాఫీసర్

బోనకల్లు, ఫిబ్రవరి 18: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను మంగళవారం మండల స్పెషలాఫీసర్ కడాల భాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ఎలా కట్టాలనే విషయం తెలిపేందుకు ఈ నిర్మాణం చేపట్టామన్నారు. త్వరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

రేపు హైదరాబాద్‌లో ధర్నా

కొణిజర్ల, ఫిబ్రవరి18: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న హైదరాబాద్‌లో ధర్నాచౌక్ వద్ద జరిగే ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసీం విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని రామనర్సయ్యనగర్, సాలెబంజర, గుబ్బగుర్తి గ్రామాల్లో పర్యటించి ధర్నా పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆంగోతు భాష, బానోత్ కిషన్, బంటు లచ్చన్న, పఠాన్ ఖాసీంఖాన్, బీ.పవన్, ఎల్.రమేశ్, బీ.సైదా, బీ.ప్రవీణ్ పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌ను కలిసిన ఉద్యమకారుడు

కేసీఆర్, కేటీఆర్‌తో ఉద్యమకారుడు రాము

కారేపల్లి, ఫిబ్రవరి 18: ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును సింగరేణి మండలానికి చెందిన ఉద్యమకారుడు, టీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు జూపల్లి రాము కలిశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో మంగళవారం కేసీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా కలిసినట్లు ఆయన పేర్కొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మైనార్టీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 18: ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో సత్తుపల్లి మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు టీ.మోయిత్‌తేజ 73 శాతం, బీ.లక్ష్మణ్ 42 శాతం సాధించారని ప్రిన్సిపాల్ కే.వెంకటరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చదిద్దుతామని తెలిపారు. అనంతరం విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో 'సర్వజ్ఞ' విద్యార్థులకు పతకాలు

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 18: 2వ తరగతి చదువుతున్న తమ విద్యార్థులు రోలర్ స్కేటింగ్‌లో బంగారు పతకాలు సాధించినట్లు ఖమ్మం నగరంలోని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ నీలిమ మద్యార్థులు కర్ణిక, త్రినయన్‌లు ఓపెన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటి ఈ పతకాలు గెలుచుకున్నట్లు మంగళవారం తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో తమ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, ప్రిన్సిపాల్ అభినందించారు.

ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్